

TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్




హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-272 | పేజీలు:-4 | గురువారం 17- 09 - 2026

Hydrabab | Editer name : varudu sujatha | volume:01, | issue:272 | pages:04 | Thursday - 17-09-2026

## సీఎం రేవంత్ రెడ్డి సోదరులపై కేటీఆర్ సంచలన ఆరోపణలు



- సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారని కేటీఆర్ ఆరోపణ
- టెసరాక్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయించారని విమర్శ
- కేవలం లక్ష రూపాయల మూలధనంతో కంపెనీ ఏర్పాటు చేశారని వెల్లడి
- రేవంత్ సోదరులకు షెల్ కంపెనీలు.. భారీగా లబ్ధి: కేటీఆర్ సంచలన ఆరోపణలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు నామమాత్రపు అర్హతలతో భారీ కంపెనీలను రిజిస్టర్ చేస్తూ, - మిగతా 2 లో

# పిటిషన్లపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం




- ఓటుకు నోటు కేసు.. రేవంత్ రెడ్డి, సండ్ర పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ
- ఈ అంశంపై విచారణ జరిపే పరిధి ఏసీబీకి లేదన్న పిటిషనర్ల తరపు లాయర్లు
- నాటి నిబంధనల ప్రకారం ఈ అంశాన్ని ఎన్నికల ప్రక్రియగానే చూడాలని వాదన

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసుపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం (జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనా) విచారణ జరిపింది. తమపై నమోదైన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు చట్టపరంగా చెల్లదని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారం ముమ్మాటికీ ప్రజాప్రాతినిధ్య/ఎన్నికల నిబంధనలకు సంబంధించిందని, దీనిపై దర్యాప్తు చేసే అధికారిక పరిధి ఏసీబీకి లేదని స్పష్టం చేశారు. 2015లో కేసు నమోదైన నాటికి అమల్లో ఉన్న చట్టాలను ప్రస్తావిస్తూ... నాటి నిబంధనల

## అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్



- ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని సవాల్
- తనతో పాటు పలువురి ఆస్తులపైనా సీబీఐ విచారణకు డిమాండ్
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఎదురుదాడి
- గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని కవిత విమర్శ
- ముఖ్యమంత్రిపై తమకు నమ్మకం లేదని వ్యాఖ్య

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన - మిగతా 2 లో

# భారత్‌పై 100 శాతం సుంకాలు?..

- రష్యా చమురు కొనుగోళ్లపై అమెరికా కీలక బిల్లు!
- రష్యా చమురు కొనుగోలుదారులే లక్ష్యంగా అమెరికా బిల్లు
- భారత్ నుంచి దిగుమతులపై 100 శాతం సుంకాలు విధించే అవకాశం
- ప్రతినిధుల సభలో కీలక అడ్డంకిని దాటిన బిల్లు.. నేడు తుది ఓటింగ్
- సుంకాల నుంచి మినహాయింపు ఇచ్చే అధికారం అధ్యక్షుడికి
- భారత్‌తో పాటు చైనా, హంగేరి వంటి దేశాలపైనా ప్రభావం




రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు అమెరికా సిద్ధమవుతోంది. రష్యా నుంచి అధిక మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న భారత్ వంటి దేశాలపై ఏకంగా 100 శాతం వరకు దిగుమతి సుంకాలు (టారిఫ్‌లు) విధించడానికి వీలు కల్పించే కీలక బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో మార్గం సుగమమైంది. 'లిండ్సే గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ బిల్లుకు సంబంధించిన కీలక తీర్మానం మంగళవారం స్వల్ప మెజారిటీతో ఆమోదం పొందింది. ప్రతినిధుల సభలో ఈ తీర్మానానికి అనుకూలంగా 214 ఓట్లు, వ్యతిరేకంగా 211 ఓట్లు వచ్చాయి.

## చరిత్ర మన్మోహన్ సింగ్‌ను గౌరవంగా గుర్తుంచుకుంటుంది



- బొగ్గు కుంభకోణం కేసు క్లీన్ చిట్‌పై సోనియా గాంధీ
- మన్మోహన్ పై రాజకీయ దుష్ప్రచారాలకు తెరపడిందన్న సోనియా
- విచారణ కోర్టు తీర్పును సుప్రీంకోర్టు తప్పుపట్టడాన్ని స్వాగతించిన సోనియా
- సీబీఐ, ఈడీ వంటి సంస్థలను రాజకీయాలకు వాడుకుంటున్నారని మండిపాటు

బొగ్గు బ్లాకుల కేటాయింపు కేసులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సుప్రీంకోర్టు క్లీన్ - మిగతా 2 లో

## 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనాలని మోదీ పిలుపు



- ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం: మోదీ
- ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని సూచన
- స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించాలని విజ్ఞప్తి
- 'వికసిత్ భారత్' నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపు
- ఈ ఏడాది 'వందేమాతరం'కు ప్రత్యేక ప్రాధాన్యం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని - మిగతా 2 లో

## హస్త కళాకారులకు అండగా ప్రభుత్వం



- హస్త కళాకారులకు నాణ్యమైన కలప సరఫరాపై పవన్ సమీక్ష
- కేవలం నిర్వహణ ఖర్చులకే కలప అందించాలని ఆదేశం
- రాష్ట్రంలోని ఆరు ప్రాంతాల్లో క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు
- దళారుల వ్యవస్థను నిర్మూలించి, కళాకారులకు అండగా నిలవడమే లక్ష్యం

రాష్ట్రంలోని సంప్రదాయ హస్తకళాకారులకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక - మిగతా 2 లో

## మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతను ఆదుకుంటాం



- మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతకు మంత్రి లోకేశ్ హామీ
- బాధితులను స్వదేశానికి రప్పించాలని అధికారులకు ఆదేశం
- బ్యాంకాక్ ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులు
- సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచన

ఉద్యోగాల పేరుతో మోసపోయి మయన్మార్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ యువతకు రాష్ట్ర ప్రభుత్వం - మిగతా 2 లో

## 22ఏ భూములపై గుడ్‌న్యూస్

# సీఎం రేవంత్ కీలక హామీలు

- 22ఏ సమస్యల్లో 12 అంశాలను గుర్తించినట్లు సీఎం వెల్లడి
- యూఎల్‌సీ భూములపై త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని ప్రకటన
- పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని హామీ
- పొరపాటున 22ఏలో చేరిన భూములు తొలగిస్తామని భరోసా
- క్రమబద్ధీకరించిన, వేలం భూములకు 22ఏ నుంచి విముక్తి కల్పిస్తామన్న రేవంత్




22ఏ భూముల సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. 22ఏ సమస్యల్లో 12 రకాల అంశాలను గుర్తించామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. యూఎల్‌సీ భూముల విషయంలో త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని చెప్పారు. అధీకృత లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని సీఎం ప్రకటించారు. హెచ్‌ఎండీఏ,

## ఆంక్షలు విధించడం అమెరికాకు వ్యసనంగా మారింది

- ఇరాన్ విదేశాంగ శాఖ తీవ్ర వ్యాఖ్యలు
- అమెరికా ఆర్థికమంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ ఇరాన్



లక్ష్యాలను సాధించడంలో విఫలమైనప్పుడల్లా ఆంక్షల అస్త్రాలను ప్రయోగిస్తోందని మండిపాటు

ఆంక్షల బెదిరింపులతో తమను లొంగదీసుకోలేరని వ్యాఖ్య

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలపై, ముఖ్యంగా తమ దేశంపై ఆర్థిక ఆంక్షలు విధించడం అమెరికాకు ఒక అలవాటుగా, చివరకు వ్యసనంగా మారిపోయిందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆంక్షల ద్వారా ఇరాన్‌ను 'ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాం'- మిగతా 2 లో

## యుద్ధ నేరాల కేసులో సిరియా మాజీ అధ్యక్షుడు అసద్‌కు మరణశిక్ష

- బషర్ అల్ అసద్‌కు మరణశిక్ష
- అసద్ తమ్ముడు మహెర్‌కూ అదే శిక్ష
- సమీప బంధువు అతీఫ్ నజీబ్‌కూ మరణశిక్ష
- యుద్ధ నేరాలు, మానవ హక్కుల ఉల్లంఘనల నేరాలపై తీర్పు
- చిన్నారుల హత్య, హింసతో దోషిగా తేలిన నజీబ్



సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు మరణశిక్ష విధించారు. 14 ఏళ్ల సిరియా అంతర్యుద్ధం సమయంలో జరిగిన యుద్ధ నేరాలు, మానవ హక్కుల హననానికి సంబంధించిన కేసులో ఆయన్ను దోషిగా తేల్చిన కోర్టు కఠిన- మిగతా 2 లో

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
గురువారం 17- 09 - 2026

## మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతను ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి – అండగా నిలుస్తుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. బ్యాంకాక్‌లో ఉద్యోగాలంటూ నమ్మించి కొందరిని మయన్మార్‌కు తరలించిన నేపథ్యంలో బాధితులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఏపీ భవన్ అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామన్న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మిన పలువురు నిరుద్యోగ యువకులు మయన్మార్‌లో చిక్కుకుపోయారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి లోకేశ్, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందని స్పష్టం చేశారు. వారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ యువతకు కీలక సూచనలు చేశారు. సైబర్ నేరగాళ్లు పన్నే ఉచ్చులో పడొద్దని, ఉద్యోగాల విషయంలో పూర్తిస్థాయిలో ఆరా తీయకుండా ఎవరినీ నమ్మవద్దని హితవు పలికారు. ఇలాంటి మోసాలపై యువత చైతన్యవంతులై అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## హస్త కళాకారులకు అండగా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి – నిర్ణయం తీసుకుంది. వారికి అవసరమైన నాణ్యమైన కలపను ఎటువంటి లాభాపేక్ష లేకుండా, అసలు ధరకే అందించాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 'క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల' ఏర్పాటుపై సోమవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. కలప సేకరణ, రవాణా, నిల్వకు అయ్యే వాస్తవ వ్యయాన్ని మాత్రమే వసూలు చేస్తూ చేతివృత్తుల వారికి ముడిసరుకును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ముడిసరుకు కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కళాకారులకు ఈ వుడ్ బ్యాంకులు ఒక భరోసాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రక్రియలో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా తొలగించడం ద్వారా కళాకారుల ఉత్పత్తి వ్యయం తగ్గి, వారికి ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. రాష్ట్రంలోని కొండపల్లి, ఏటికొప్పాక, సెట్టిగుంట, మాధవమాల, ఉదయగిరి, బొబ్బిలి వంటి ఆరు ప్రధాన కేంద్రాల్లో ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను ఏర్పాటు చేయనున్నారు. కొండపల్లి బొమ్మలకు అవసరమైన తెల్లపొనికి, ఏటికొప్పాక హస్తకళలకు వినియోగించే అంకుడు, బొబ్బిలి వీణల తయారీకి వాడే పనస, రోజ్‌వుడ్ వంటి కలపను ఈ బ్యాంకుల ద్వారా సరఫరా చేస్తారు. అలాగే, రాజమండ్రి సెంట్రల్ వుడ్ బ్యాంకులో వెదురు, టేకు వంటివి అందుబాటులో ఉంటాయి. అరుదైన కలప జాతుల లభ్యతను మ్యాపింగ్ చేసి, వాటిని అటవీ నర్సరీలలో సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని పవన్ అధికారులను ఆదేశించారు.

## సీఎం రేవంత్ రెడ్డి సోదరులపై కేటీఆర్ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి – రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సోదరులు బడా కంపెనీలకు యజమానులుగా మారుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేని కంపెనీలను చిన్న నివాసాల చిరునామాలతో రిజిస్టర్ చేయించారని పేర్కొన్నారు. అటువంటి ఒక కంపెనీకే దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ముఖ్యంగా, అనుముల కొండల్ రెడ్డి తన లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో 'టెసరాక్' కంపెనీకి ఛైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. మరో సోదరుడు జగదీశ్ రెడ్డి కాంట్రాక్టులు దక్కించుకుంటుండగా, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు. ప్రతిపాదిత ఫోర్త్ సిటీ పరిధిలోని భూముల కేటాయింపులపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఒకరోజు ముందే ఇవే తరహా ఆరోపణలు చేసిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొండల్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న టెసరాక్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మహేశ్వరం మండలం రావిర్యాలలో సుమారు ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకు కేటాయించారని, దాని అసలు మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని క్రిశాంక్ పేర్కొన్నారు. ఆ కంపెనీకి కేవలం రూ.లక్ష మూలధనం ఉందని, పటాన్‌చెరులోని ఒక చిన్న నివాసం నుంచి కార్యకలాపాలు సాగిస్తోందని ఆరోపించారు. కాగా, క్రిశాంక్ చేసిన ఆరోపణలను మంత్రి డి.శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.

## పింగళి వెంకయ్యకు ఇచ్చే నిజమైన గౌరవం భారతరత్న మాత్రమే

మొదటిపేజీ తరువాయి – రూపొందించిన మహనీయుడు పింగళి వెంకయ్యకు అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' ప్రకటించాలని తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడు, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిలిచిన త్రివర్ణ పతాకాన్ని అందించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడికి భారత ప్రభుత్వం ఇవ్వగల ఏకైక సముచితమైన నివాళి భారతరత్న మాత్రమేనంటూ ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఓ బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్న 'హర్ ఘర్ తిరంగా' పిలుపును స్వాగతిస్తూనే... జాతీయ జెండా రూపకర్త విషయంలో కేంద్రం చూపుతున్న నిర్లక్ష్యాన్ని వీహెచ్ ఎండగట్టారు. దేశమంతటా త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతున్నప్పుడు, దానికి ప్రాణం పోసిన తెలుగు నేల ముద్దుబిడ్డ పింగళి వెంకయ్య సేవలను ప్రధాని మోదీ ఎందుకు విస్మరిస్తున్నారో అర్థం కావడం లేదని ఘాటుగా ప్రశ్నించారు. పింగళి వెంకయ్యకు భారతరత్న ఇస్తేనే ప్రతి భారతీయుడికి, సమరయోధుల త్యాగాలకు సరైన గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు. గతంలోనే తాను హైదరాబాద్‌లో పింగళి వెంకయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇప్పటికైనా కేంద్రం స్పందించి ఈ మహత్తర నిర్ణయం తీసుకోవాలని లేఖలో కోరారు.

## డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'.. భారీ పెట్టుబడులే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి – దృష్టి పెట్టాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంస్థాగత ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. గత ఏడాది సదస్సు తర్వాత తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతిపై వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరిన్ని పెట్టుబడులు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఇదే సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్షించారు. పాతబస్తీలో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మెట్రో పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పెండింగ్ భూసేకరణను పూర్తి చేసి విస్తరణ ప్రణాళికలను ఖరారు చేయాలని చెప్పారు. హైదరాబాద్ మెట్రోలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని అధికారులను ఆదేశించారు. పాతబస్తీ మెట్రో మార్గంలో అనుసరించాల్సిన సాంకేతికతపై ఢిల్లీ మెట్రో అధికారులతో సంప్రదించాలని సూచించారు.

## 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనాలని మోదీ పిలుపు

మొదటిపేజీ తరువాయి – ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా.. ఘర్ ఘర్ తిరంగా.. హర్ మన్ తిరంగా' అంటూ దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్‌ను షేర్ చేసుకున్న ప్రధాని.. ఆగస్టు 15ను గర్వంగా జరుపుకోవాలని సూచించారు. 'వికసిత్ భారత్' నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఇంటా హర్ ఘర్ తిరంగాను ఓ వేడుకగా మార్చుకుందాం" అని పేర్కొన్నారు. ఇటీవల 'ఎక్స్' వేదికగానూ మోదీ 'హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రజలను కోరారు. త్రివర్ణ పతాకం దేశ గర్వానికి ప్రతీక అని తెలిపారు. దేశం కోసం అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అది అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని 'వందేమాతరం' 150వ వార్షికోత్సవానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. దేశభక్తి, త్రివర్ణం పతాకంపై గర్వం, మాతృభూమిపై ప్రేమను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' ద్వారా జాతీయ పతాకంతో ప్రజలకు మరింత వ్యక్తిగత అనుబంధం ఏర్పడేలా ప్రోత్సహిస్తున్నారు.

## అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

మొదటిపేజీ తరువాయి –భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. 'గుంపు మేస్త్రీ – గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.

## పరుగులు పెడుతున్న ఏపీ ఆర్థిక వ్యవస్థ.. జాతీయ సగటు కంటే మెరుగైన వృద్ధి

మొదటిపేజీ తరువాయి – అధికారులు ఈ నివేదికను సమర్పించారు. నివేదిక ప్రకారం, వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో రాష్ట్రం గణనీయమైన వృద్ధిని సాధించింది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రామిక రంగం 10.6 శాతం, సేవా రంగం 9.9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ముఖ్యంగా సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 304 శాతం, వాణిజ్య వాహనాల విక్రయాలు 51.6 శాతం, ఎస్‌టిపిఐ (ఝూ×) ఎగుమతులు 32.2 శాతం మేర పెరిగాయి. సాంకేతికత వినియోగం ద్వారా జీఎస్టీ వసూళ్లు 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరాయి. రాష్ట్రంలోకి పెట్టుబడుల ప్రవాహం కూడా ఆశాజనకంగా ఉంది. రూ. 2.88 లక్షల కోట్ల విలువైన మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల్లో 75.4 శాతం మేర గ్రౌండింగ్ పూర్తయింది. ఈ నివేదికను సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదైందని, కృష్ణా నదిలో నీటి లభ్యత లేక శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి ప్రధాన ప్రాజెక్టులు నిండలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సంక్షోభ పరిస్థితుల్లోనూ రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతినకుండా పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం 15 శాతం వృద్ధి రేటును సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రజలపై ధరల భారం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా నివేదికలు రూపొందిస్తే లక్ష్యాల సాధన సులభమవుతుందని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక, ప్రణాళికా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు సమీక్ష 1300 మంది పోలీసులతో కీలక భేటీ రేపు శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష డీజీపీ నుంచి ఎస్‌హెచ్‌ఓ వరకు 1300 మంది అధికారులతో సమావేశం గంజాయి, సైబర్ క్రైమ్, మహిళలపై నేరాల కట్టడిపై ప్రధానంగా చర్చ పోలీస్ స్టేషన్ల పనితీరుపై నివేదికలతో సమీక్షించనున్న ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు సచివాలయంలో కీలకమైన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ చరిత్రలోనే అరుదుగా, డీజీపీ స్థాయి అధికారి నుంచి క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) వరకు సుమారు 1,300 మంది అధికారులు ఈ సమావేశంలో పాల్గొనబోతుండటం గమనార్హం. ఈ సమీక్షా సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని శాంతిభద్రతలు, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల నియంత్రణ, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న దుష్ప్రచారాలు, గంజాయి నిర్మూలన, బ్లేడ్ బ్యాచ్‌ల అరాచకాలకు అడ్డుకట్ట వేయడం వంటి కీలక అంశాలపై చంద్రబాబు చర్చించనున్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరుపై తన వద్ద ఉన్న క్షేత్రస్థాయి నివేదికలను అధికారుల ముందుంచి, ఆయన సమగ్రంగా విశ్లేషించనున్నారు. వివిధ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు, శాంతిభద్రతల పర్యవేక్షణ తీరుతెన్నులపై ముఖ్యమంత్రి నేరుగా సమీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, చట్టాన్ని అతిక్రమించే వారిపై ఉక్కుపాదం మోపాలని, మహిళలు, బలహీన వర్గాల రక్షణకే అత్యంత ప్రాధాన్యతనివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా పోలీసు యంత్రాంగానికి స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. సచివాలయంలో జరిగే ఈ సమావేశానికి పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా హాజరవుతుండగా, జిల్లా స్థాయి అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొంటారు.

## చరిత్ర మన్మోహన్ సింగ్‌ను గౌరవంగా గుర్తుంచుకుంటుంది



మొదటిపేజీ తరువాయి – చిట్ ఇవ్వడం చారిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పేర్కొన్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికకు ఆమె రాసిన ప్రత్యేక వ్యాసంలో... సుప్రీంకోర్టు తీర్పుతో మన్మోహన్ సింగ్‌పై ఇన్నాళ్లు జరిగిన రాజకీయ కక్షసాధింపులకు, దుష్ప్రచారాలకు తెరపడిందని స్పష్టం చేశారు. "నాడు (2014 జనవరిలో) మన్మోహన్ సింగ్ చెప్పినట్లుగానే చరిత్ర ఆయన పట్ల చాలా దయతో, గౌరవంగా ప్రవర్తిస్తుంది" అని ఆమె గుర్తుచేశారు. సీబీఐ దాఖలు చేసిన క్లోజర్ నివేదికను ఆమోదిస్తూ, విచారణ పరిధి దాటి వ్యాఖ్యలు చేసిన విచారణ కోర్టు తీరును సుప్రీంకోర్టు తప్పుపట్టడాన్ని సోనియా గాంధీ స్వాగతించారు. మన్మోహన్ సింగ్ సమగ్రతను, మచ్చలేని రాజకీయాన్ని దెబ్బతీసేందుకు అప్పట్లో రాజకీయ ప్రత్యర్థులు, కొందరు అధికారులు మరియు మీడియా ప్రణాళికాబద్ధంగా కుట్ర పన్నారని ఆరోపించారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వంపై మండిపడుతూ... సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. యూపీఏ హయాంలో సాధించిన ఆర్థిక పురోగతి, ఉపాధి హామీ, విద్యా హక్కు, ఆహార భద్రత చట్టాల ప్రాధాన్యతను వివరిస్తూ.. మన్మోహన్ సింగ్ ప్రశాంతంగా ఉన్నప్పటికీ దేశానికి అత్యంత కీలకమైన సేవలు అందించిన ప్రధానిగా నిలిచిపోతారని కొనియాడారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో మోదీ కొత్త రీల్
## ఈసారి యువతకు ప్రధాని స్పెషల్ ఛాలెంజ్

మొదటిపేజీ తరువాయి – చేతితో నేసిన వస్త్రాలను ధరించి సోషల్ మీడియాలో "+వ్ =ఝఎం ఔఫ్ష్ట వీవ (+=ఔవీ)" వీడియోలు రూపొందించి పంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భారతీయ చేనేత సంప్రదాయాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు, చేనేత కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవానికి ముందు రోజు అయిన గురువారం ప్రధాని మోదీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక ప్రత్యేక రీల్‌ను విడుదల చేశారు. అందులో ఆగస్టు 7 తేదీకి ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని గుర్తు చేశారు. 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తూ ఐక్యంగా ముందుకు వచ్చిన రోజు ఇదేనని వివరించారు. ఇటీవల దేశవ్యాప్తంగా యువత ఫ్రెండ్‌షిప్ డేను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారని గుర్తు చేసిన ప్రధాని, అదే ఉత్సాహంతో ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని కూడా నిర్వహించాలని కోరారు. భారతీయ చేనేతకు సంబంధించిన అవగాహన పెంచడం, సంప్రదాయ నైపుణ్యాలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భారతదేశంలోని చేనేత కుటుంబాలు తమ చేతులతో అద్భుతమైన వస్త్రాలను తయారు చేస్తున్నాయని ప్రధాని మోదీ కొనియాడారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభించే చేనేత వస్త్రాల వైవిధ్యం, కళాత్మకత ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. ఈ దినోత్సవం ద్వారా వారి కృషిని గుర్తించి, వారికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రాచుర్యం పొందుతున్న "+వ్ =ఝఎం ఔఫ్ష్ట వీవ (+=ఔవీ)" ట్రెండ్‌ను కూడా చేనేత ప్రచారానికి వినియోగించాలని ప్రధాని సూచించారు. చేనేత దుస్తులు ధరించి +=ఔవీ వీడియో



రూపొందించి సోషల్ మీడియాలో పంచుకోవాలని, తద్వారా మరింత మంది చేనేత వస్త్రాలను ఉపయోగించేలా ప్రేరేపించాలని యువతకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి కార్యక్రమాలు దేశంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనకు కూడా దోహదపడతాయని ప్రధాని అభిప్రాయపడ్డారు. చిన్న, పేద చేనేత కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని చెప్పారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక చేనేత ఉత్పత్తిని కొనుగోలు చేసి, దానికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకుంటే, దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కళాకారుల ప్రతిభ ప్రపంచానికి మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు. భారతీయ సంప్రదాయం, స్వదేశీ ఉత్పత్తులు, చేనేత కార్మికుల జీవనోపాధికి మద్దతు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక పిలుపునిచ్చిన ప్రధాని, జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో మరింత అర్థవంతంగా మార్చాలని ఆకాంక్షించారు. యువత సోషల్ మీడియా శక్తిని సానుకూలంగా వినియోగించి, భారతీయ చేనేతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

## 22ఏ భూములపై గుడ్‌న్యూస్.. సీఎం రేవంత్ కీలక హామీలు



మొదటిపేజీ తరువాయి – డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు కూడా చేస్తామన్నారు. ఇకపై 22ఏ జాబితాలో భూమిని చేర్చడం, తొలగించడం కోసం స్పష్టమైన నిబంధనలు తీసుకొస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. పొరపాటున వ్యక్తిగత భూములు 22ఏ జాబితాలో చేరితే కలెక్టర్లు, ఆర్డీవోలు వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం క్రమబద్ధీకరించిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. వేలంలో కొనుగోలు చేసిన భూములు, బ్యాంకుల్లో తనఖా పెట్టి వేలం వేసిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ధరణి వ్యవస్థపై గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సీఎం విమర్శించారు. నీటి ప్రాజెక్టుల తర్వాత కేసీఆర్ దృష్టి భూములపై పడిందని ఆరోపించారు. భూదోపిడీ ఆలోచనల నుంచే ధరణి పుట్టిందన్నారు. కేసీఆర్, సోమేశ్‌కుమార్ కలిసి ధరణిని రూపొందించారని చెప్పారు. ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టిందన్న ఆరోపణలపైనా రేవంత్ స్పందించారు. అసలు వివాదం 3.73 లక్షల ఎకరాల ప్రైవేట్ పట్టా భూముల గురించేనన్నారు. వాటిని చూపించి కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 2025లో నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు.

## భారత్‌పై 100 శాతం సుంకాలు?..



ఇద్దరు డెమొక్రాట్లు రిపబ్లికన్లతో కలిసి ఓటు వేయడంతో బిల్లు తుది ఓటింగ్‌కు సిద్ధమైంది. బుధవారం ఈ బిల్లుపై తుది ఓటింగ్ జరగనుంది. ఇప్పటికే ఈ బిల్లును అమెరికా సెనేట్ 86-11 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆమోదించింది. దీంతో ప్రతినిధుల సభలో కూడా ఆమోదం పొందితే, ఇది చట్టంగా మారనుంది. ఈ చట్టం అమల్లోకి వస్తే, రష్యా నుంచి అత్యధికంగా చమురు లేదా సహజవాయువును దిగుమతి చేసుకుంటున్న ఐదు దేశాల నుంచి వచ్చే వస్తువులపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లభిస్తుంది. ఈ బిల్లులో ఎక్కడా భారత్ పేరును ప్రత్యక్షంగా ప్రస్తావించలేదు. అయితే, ప్రస్తుతం రష్యా నుంచి అధికంగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల జాబితాలో భారత్ ఉంది. ఈ చట్టం అమల్లోకి వచ్చాక కూడా భారత్ టాప్-5 కొనుగోలుదారుల జాబితాలో కొనసాగితే, ఈ సుంకాల నిబంధన పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉంది. భారత్‌తో పాటు చైనా, అజర్‌బైజాన్, హంగేరి, స్లోవేకియా వంటి దేశాలు కూడా ఈ కేటగిరీలో ఉన్నాయి. అయితే, ఈ సుంకాల నుంచి దేశాలకు మినహాయింపు ఇచ్చే అధికారాన్ని కూడా ఈ బిల్లు అధ్యక్షుడికి కల్పిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటున్న రష్యా ఇంధన ఆదాయాన్ని దెబ్బతీయడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని దీని సమర్థకులు చెబుతున్నారు. మరోవైపు, అధ్యక్షుడికి ఇంత విస్తృతమైన టారిఫ్ అధికారాలు ఇవ్వడంపై కొందరు డెమొక్రాట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లు రష్యా నాయకత్వం, ఇంధన రంగం, చమురు రవాణాకు వాడే 'షాడో ఫ్లీట్' నౌకలపై అదనపు ఆంక్షలు విధించడంతో పాటు ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను కూడా పొడిగించనుంది. గురువారం తర్వాత ప్రతినిధుల సభ సమావేశాలు విరామంలోకి వెళ్లనున్న నేపథ్యంలో ఈ బిల్లు భవితవ్యం నేడు తేలిపోనుంది.

## యుద్ధ నేరాల కేసులో సిరియా మాజీ అధ్యక్షుడు అసద్‌కు మరణశిక్ష



మొదటిపేజీ తరువాయి – శిక్ష విధించింది. అసద్ ప్రస్తుతం దేశంలో లేకపోవడం గమనార్హం. అసద్ తమ్ముడు మహెర్ అల్ అసద్‌కు కూడా ఇదే కేసులో మరణశిక్ష పడింది. సిరియా సైన్యంలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన.. మాజీ పాలకుడి పాలనలో సైనిక వ్యవహారాల్లో ముఖ్య పాత్ర పోషించారు. అసద్‌కు మరో దగ్గరి బంధువు అతీఫ్ నజీబ్‌కు కూడా మరణశిక్ష విధించారు. 2011లో దక్షిణ సిరియాలోని దారా ప్రావిన్స్‌లో రాజకీయ భద్రతా విభాగానికి ఆయన అధిపతిగా ఉన్నారు. ఆ సమయంలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలను అణచివేయడంలో కీలక పాత్ర పోషించినట్లు కోర్టు పేర్కొంది. 15 ఏళ్లలోపు చిన్నారులను ఉద్దేశపూర్వకంగా హతమార్చడం, హింసకు పాల్పడి మరణాలకు కారణం కావడం వంటి నేరాలకు నజీబ్ పాల్పడ్డారని కోర్టు నిర్ధారించింది. సిరియాలో కొత్తగా ఏర్పడిన తాత్కాలిక పాలకుల హయాంలో మాజీ ప్రభుత్వ నేతలపై జరుగుతున్న విచారణల్లో ఇది కీలక పరిణామంగా నిలిచింది. గత ప్రభుత్వంలో పనిచేసిన పలువురిపై ప్రస్తుతం కేసులు నడుస్తున్నాయి. ఇస్లామిస్ట్ నేతృత్వంలోని బలగాలు డమాస్కస్ వైపు దూసుకెళ్లడంతో 2024 డిసెంబరులో అసద్ కుటుంబంతో కలిసి సిరియా నుంచి పారిపోయారు. అనంతరం మాస్కోలో ఆశ్రయం పొందారు. మరోవైపు నజీబ్‌ను అరెస్టు చేసి విచారణకు హాజరుపరిచారు. మాజీ ప్రభుత్వంలో విచారణ ఎదుర్కొంటున్న అత్యున్నత స్థాయి అధికారుల్లో ఆయన ఒకరు.

వినాయక చవితి సందర్భంగా

## పద్మావతి ప్లాజాలో అన్నదానం



**నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 16:** వినాయక నవరాత్రుల సందర్భంగా కూకట్‌పల్లి పద్మావతి ప్లాజాలో 'ప్లాజా కా రాజా' పేరుతో కొలువుదీరిన గణనాథుడి సన్నిధిలో బుధవారం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పద్మావతి ప్లాజా గ్రౌండ్ ఫ్లోర్‌లో శివకృష్ణ--న్యూ వెంకటేశ్వర మొబైల్స్, రాఘవ--రవిచంద్ర మొబైల్స్, భాస్కర్--భాస్కర్ మొబైల్స్, వెంకట్‌రెడ్డి--ఏ.జె. మొబైల్స్, ప్రసాద్--ప్రసాద్ మొబైల్ ఫిక్సర్, రాజేష్--బాంబే డైయింగ్ వారి సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు, వ్యాపారులు పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు.వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## గణపయ్య పూజ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు,జర్నలిస్టులు






**ఉమ్మడి నల్లగొండ జిల్లా నిజం న్యూస్ సెప్టెంబర్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మట్టి గణపయ్యను ప్రతిష్టించిన ఎస్.ఐ గోపాటి సతీష్ ఆధ్వర్యంలో బుధవారం 3వ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి,రామన్నపేట సీఐ మొలుగురి రవి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పూజారి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.పూజ అనంతరం డీఎస్పీ మధుసూదన్ రెడ్డి,సీఐ మొలుగురి రవి,ఎస్ఐ గోపాటి సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి,స్వయంగా పోలీస్ సిబ్బందికి,జర్నలిస్టులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ సిఐ వెంకటేశ్వర్లు,వలిగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,ఆత్మకూర్ ఎస్ఐ లక్ష్మీనారాయణ,అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్ రెడ్డి,రామన్నపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు శ్యామల నాగరాజు వంశరాజ్,ప్రధాన కార్యదర్శి భూతం శ్రీకాంత్,పీవీసీ న్యూస్ ఛానల్ ఙ జాతీయ తెలుగు డైలీ దినపత్రిక చైర్మన్ టైగర్ పురం సంతోష్ కుమార్,చిట్యాల పీవీసీ న్యూస్ ఛానల్ క్రైమ్ రిపోర్టర్ బలిక నిరంజన్,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో విషాదం

ప్రమాదవశాత్తూ చెరువులో పడి ఆరుగురు విద్యార్థులు మృతి



**నిజం న్యూస్ పటాన్‌చెరు, సెప్టెంబరు 16:** వినాయక నిమజ్జనం సందర్భంగా విషాదం చోటుచేసుకుంది. నిమజ్జనం చేస్తుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి ఆరుగురు విద్యార్థులు మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలం పెద్ద కంజర్ల గ్రామంలో ని నేరేడుకుంట చెరువు లో బుధవారం సాయంత్రం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. జిన్నారం మండలం శివనగర్‌లోని శిరీష మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన విద్యార్థులు బుధవారం సాయంత్రం 7 గంటల సమయంలో పెద్ద కంజర్ల గ్రామ శివారులోని చెరువులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఆరుగురు విద్యార్థులు చెరువులో పడిపోయారు. వెంటనే వారిని బయటకు తీసి పటాన్‌చెరు పట్టణంలోని ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు సీపీఆర్ చేసినప్పటికీ ఆరుగురూ మృతి చెందినట్లు సమాచారం.

**మృతుల వివరాలు:**

**సిద్ధార్థ్ -- 10వ తరగతి**

**నరసింహరాజు -- బీటెక్ ద్వితీయ సంవత్సరం**

**సుమంత్‌రెడ్డి -- పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం**

**గణేష్ -- పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం**

**ఉదయ్‌కిరణ్ -- పాలిటెక్నిక్ తృతీయ సంవత్సరం**

**శ్యామ్‌కుమార్ -- పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం**

ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాలను ఆసుపత్రిలో ఉంచి తదుపరి చర్యలు చేపడుతున్నారు.

# ఉత్తమ జర్నలిస్టులుగా సమాజంలో స్థిరపడాలి

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ బి హెచ్ పద్మప్రియ

జర్నలిజం విద్యార్థుల ఆత్మీయ సత్కారంలో దిశా నిర్దేశం



**నిజం న్యూస్ కూకట్పల్లి, సెప్టెంబర్ 16:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతిష్ఠాత్మక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజం, రంగస్థల కళల శాఖాధిపతి ఆచార్య బి.హెచ్. పద్మప్రియకు జర్నలిజం విభాగ విద్యార్థులు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5న తెలంగాణ ప్రభుత్వం యూనివర్సిటీల స్థాయిలో ఈ పురస్కారాన్ని ఆమెకు అందజేసిన నేపథ్యంలో విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు ప్రత్యేకంగా సమావేశమై ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన సభలో ఆచార్య పద్మప్రియ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైనదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజ దర్పణంగా నిలుస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ అధ్యాపకుల నుంచి సబ్జెక్టు పరమైన నాలెడ్జ్‌ను పూర్తిస్థాయిలో గ్రహించాలని సూచించారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణలతో భవిష్యత్తులో ఉత్తమ జర్నలిస్టులుగా సమాజంలో స్థిరపడి, రాబోయే తరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో విశ్వవిద్యాలయ అధ్యాపక బృందం డాక్టర్ షేక్ హసీనా, డాక్టర్ షేక్ సమీర్, డాక్టర్ వెంకటేశ్వరరావులతో పాటు సిబ్బంది లత, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఆచార్య పద్మప్రియను ఘనంగా సత్కరించారు. ఆమె మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, విద్యా రంగంలో మరిన్ని బాధ్యతాయుతమైన పదవులను చేపట్టాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు అందజేశారు.

# షాద్ నగర్ కాబోయే ఎమ్మెల్యే రవీందర్ యాదవ్ ఖతర్నాక్ మార్క్..!

తండ్రి బాటలో తనయుడు.. తగ్గేదే లేదంటున్న గులాబీ సైన్యం..

నేడు మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

గులాబీమయమైన షాద్ నగర్ పట్టణం..

**నిజం న్యూస్ షాద్నగర్, సెప్టెంబర్ 16:** షాద్ నగర్ ఎమ్మెల్యేగా.. మచ్చలేని నాయకుడిగా ముద్ర వేసుకున్న ఎలగనమోని అంజయ్య యాదవ్ ప్రస్తుత రాజకీయ ప్రస్థానం తన వారసుడిగా పెద్ద కుమారుడు ఎలగనమోని రవీందర్ యాదవ్ ను తెరపైకి తెస్తున్నారు. తాను ఏంటో ఇదివరకే మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అంజయ్య యాదవ్... తనకంటే మెరుగైన పాలన అందించాలనే ఉక్కు సంకల్పంతో తన తనయుడు రవి యాదవ్ ను రంగంలోకి దింపుతున్నారు.! రాజకీయ చతురతను.. పరిస్థితులను బట్టి మెలిగే యువ నాయకుడిగాను ముద్ర వేసుకుంటున్న రవి యాదవ్ గతంలో కేశంపేట మండల ఎంపిపి గా పని చేసిన అనుభవం ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి షాద్నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రవి యాదవ్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో పాటు నూతన ఉత్సాహంతో అరగ్రేటం చేయబోతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.!

**మంచికి మంచి.. రాజకీయమే పంచి..!**

ఆపదంటూ వస్తే ఆదుకునే రవన్న మంచివారికి మంచి గాను.. రాజకీయ ప్రత్యర్థులకు తన పవర్ ఏంటో చూపించే నాయకుడుగాను పేరుపొందారు. చిన్నతనం నుంచే రాజకీయ ఓనమాలు నేర్చుకున్న రవన్న ప్రస్తుతం షాద్నగర్ నియోజకవర్గంలో విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. తండ్రి అంజన్నకు తీసిపోకుండా గులాబీ సైనికుడిగా కదం తొక్కుతున్నారు. పార్టీ నాయకత్వం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలను ఊహించిన దాని కంటే ఉవ్వెత్తున కొనసాగిస్తున్నారు. ప్రజల నాడి.. గులాబీ శ్రేణుల జోడి తో సవారి చేస్తూ పోటీకి సై అంటున్నారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా.. సైలెంట్ గా పై ఎత్తులు వేసి రాజకీయ పద్మవ్యూహాన్ని రక్తి కట్టిస్తున్నారు.!

**అతడే రవన్న అందుకో జన హారతులన్న...!**

షాద్నగర్ గులాబీ బాస్ రవి యాదవ్ జన్మదిన వేడుకలను షాద్నగర్ నియోజకవర్గంలో అంగరంగ నిర్వహించేందుకు అభిమానులు, గులాబీ శ్రేణులు సర్వం సిద్ధం చేశారు. షాద్నగర్ ముఖ్య కూడలిలో గులాబీ శ్రేణుల బ్యానర్లు, భారీ పెక్సీలతో అలంకరించారు. మాటల్లో కాదు.. చేతల్లో చూపించడమే తన నైజం అంటూ మరోమారు నిరూపిస్తున్నారు. కొంతమంది నాయకులు నోటికి పని చెప్తే రవి యాదవ్ లాంటి నాయకులు మాత్రం చేతులకు పని చెబుతూ పేద ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు. ఎవరు ఏంది అనే విషయం అంతిమంగా ప్రజల నిర్ణయిస్తారు కాబట్టి ప్రజల యొక్క నాడి... వారి అభిమానాన్ని చురగొనడమే అసలైన ప్రజా నాయకుడు అవుతారన్న విషయాన్ని రవి యాదవ్ వంట పట్టించుకుంటున్నట్టున్నారు.! ఏదిఏమైనాప్పటికీ ఎలగనమోని అంజయ్య యాదవ్ తనయుడు.. ఆపద వస్తే ఆదుకునే నాయకుడు..




అన్ని తెలిసినా ఒదిగి ఉండే యోధుడు... సమస్య వస్తే వెనకడుగు వేయని వీరుడు... ప్రజల అభిమాన నాయకుడు షాద్నగర్ నియోజకవర్గానికి కాబోయే ఎమ్మెల్యే ఎలగనమోని రవి యాదవ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం...!

# సైబరాబాద్ పోలీసు, మున్సిపల్ శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

క్షేత్రస్థాయిలో నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన సీపీ డా. యం. రమేష్, సీ ఎం సి కమిషనర్ సృజన, ఇతర అధికారులు

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: సీపీ రమేష్






**నిజం న్యూస్ హైదరాబాద్, సెప్టెంబరు 16:** వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ఏర్పాట్లపై బుధవారం సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ మునిసిపల్ అధికారులతో సంయుక్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన.. అనంతరం కమిషనరేట్ పరిధిలోని పలు నిమజ్జన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఐడీపీఎల్, సూరారం తదితర చెరువుల వద్ద నిమజ్జనం కోసం చేపట్టిన ఏర్పాట్లను సీపీ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సైబరాబాద్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా పనిచేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్లు, విద్యుత్తు దీపాలు, గజ ఈతగాళ్ల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. నిమజ్జన సమయంలో భారీగా తరలివచ్చే భక్తులు, వాహనాల రాకపోకలకు అనుగుణంగా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, అవసరమైన చోట అదనపు పోలీసు సిబ్బంది, బారికేడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను పర్యవేక్షిస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ జి. సృజన, మున్సిపల్ జోనల్ కమిషనర్లు, జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, డీసీపీ కోటి రెడ్డి, డీసీపీ రీతిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిణి రెడ్డి, ఎస్బీ డీసీపీ సువేంద్ర, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర పోలీసు సిబ్బందితో పాటు విద్యుత్తు, మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

బీజేపీ అధ్యక్షుడు కళికోట కమలాకర్.

సెప్టెంబర్ 17 చరిత్రను భావితరాలకు అందించాలి.

డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేత.




**జవహర్ నగర్ సెప్టెంబరు 16:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని బీజేపీ అధ్యక్షుడు కళికోట కమలాకర్ అన్నారు. మంగళవారం కాప్రా మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ జి. ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. విమోచన పోరాట చరిత్రను యువత, భావితరాలకు తెలియజేసేలా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, జిల్లా, మండల కేంద్రాల్లో అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. విద్యార్థులు, యువతలో చారిత్రక అవగాహన పెంపొందించేలా సదస్సులు, చర్చలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని సూచించారు. విమోచన పోరాటంలో పాల్గొన్న వీరులను అధికారికంగా స్మరించుకుని వారి త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మరాఠి బాబు, ఓబీసీ అధికార ప్రతినిధి బిక్షపతి గౌడ్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు పుల్లూరి అనిల్, బొమ్మ యాదగిరి, కార్యదర్శి ఓరుగంటి లత, రాఘవేంద్రచారి, లక్ష్మీనారాయణ, దయాకర్, సాయి, సత్యం, లక్ష్మణ్ నాయక్, ఇంద్రపాల భవాని, రేసోజు భవాని తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కనుమలను కాపాడండి



తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు... తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు, వంకలు ఎండిపోయే ప్రమాదం ముంచుకొస్తోంది. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించాలి. ఈ వాగు వంకల పరీవాహక ప్రాంతంలో చెట్లు లేకపోవడంతో వన్య మృగాలు, పలు జాతుల పక్షులు అంతరించిపోయాయి. గిరిజనులకు కూడా అడవి నుంచి వచ్చే ఫలసాయం తగ్గిపోయింది. కేవలం చింత, పనస వంటి అటవీ ఫలసాయం మాత్రమే ప్రస్తుతం గిరిజనులకు లభిస్తోంది. వీరికి ఆదాయం లేకపోవడంతో మనుగడ సమస్య ఏర్పడింది. వీరు ఇప్పుడు మైదానాలకు వలసపోతున్నారు. ఈ పరిస్థితిని తప్పించేందుకు ప్రభుత్వం ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందించాలి. ఉత్తరాంధ్రకు రాబోయే నీటి కొరతను తప్పించాలంటే ఆ వాగు వంకల ప్రవాహాల వెంట మనం అడవులను సృష్టించాలి. విస్తృతంగా పండ్ల మొక్కలను నాటాలి. స్థానికంగా ఉండే మొక్కలతో అడవులను పెంచడం వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడినవాళ్లం అవుతాము. కాఫీ ప్లాంటేషన్లకు నీడ కోసం వాడుతున్న సిల్వర్, ఓక్ వంటి విదేశీ జాతుల మొక్కల పెంపకాన్ని తగ్గిస్తే మంచిది. స్థానికంగా పెరిగే తెల్ల మద్ది, నల్ల మద్ది, మామిడి, జామ, ఉసిరి, చింత వంటి మొక్కల ద్వారా అడవులు పెంచి కాఫీ, మిరియాల వనాలను వృద్ధి చేయాలి. తద్వారా గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. జంతువులకు, పక్షులకు ఆహారమూ లభిస్తుంది. తూర్పు మన్యంలో నిమ్మ జాతి మొక్కలు విరివిగా పెరుగుతాయి. కాబట్టి నిమ్మ, నారింజ, బత్తాయి, కమల, పంపర పనస వంటి మొక్కలను పెంచాలి. మన్యంలో పండే రాజ్మా చిరుధాన్యాలు వంటి ఉత్పత్తులను కూడా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చవచ్చు. మిరియాలు, కాఫీ, పసుపు, పనస ఆధారంగా మనం విలువ జోడించే సముదాయాలను రూపొందించటం వల్ల వేలాది మంది గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. ఈ మన్యంలో పనస ఎక్కువగా పండేందుకు అనుకూలమైన వాతావరణం ఉంటుంది. అయితే పనస తక్కువగా పండే రాష్ట్రాల్లో పనస విలువ ఆధారిత ఉత్పత్తుల మీద ఎక్కువ ప్రయోగాలు జరుగుతున్నాయి. కానీ విస్తృతంగా పనస పండే తూర్పు మన్యంలో ఈ సౌకర్యాలు గానీ, శిక్షణ గానీ లేదు! స్థానికంగా లభించే వెదురు, కలపతో వస్తువులు, బొమ్మలు తయారు చేయడం గిరిజనులకు నేర్పించాలి. ఇది వారికి ఆదాయాన్ని ఇస్తుంది. పండిన పంటకు విలువ జోడించడం మీద కూడా వారికి శిక్షణనివ్వాలి. వారు తరతరాలుగా ఆచరిస్తున్న కళలను ప్రభుత్వం పునరుద్ధరించాలి. ఇలా పర్యావరణంపై దృష్టి పెట్టడం ద్వారా నాలుగైదు సంవత్సరాల్లోనే తూర్పు మన్యాన్ని దట్టమైన అడవిగా, వర్షాన్ని గ్రహించే మంచి వనాలుగా మార్చవచ్చు. గిరిజనులున్న భూముల్లో అడవులతో పాటు వ్యవసాయ పర్యాటకాన్ని రూపొందించవచ్చు. ఇప్పటికే ఉన్న పర్యాటకానికి ఈ వ్యవసాయ పర్యాటకం ఊతం ఇస్తుంది. కొత్తగా ఉపాధి అవకాశాలు సృష్టించడానికీ వీలు కలుగుతుంది.

## మీ మెదడుకి పదును ఈ చిత్రం.. గొర్రెపిల్లలో ఉన్న ముఖాలు ఎన్నో చెప్పుకోండి చూద్దాం

అర్ష్‌దీప్ సోని అనే వినియోగదారు ఫేస్‌బుక్‌లో ఒక ఆప్టికల్ భ్రమ చిత్రాన్ని షేర్ చేశారు. ఇది



నెటిజన్లను కలవరపెడుతోంది. మొదటి చూపులో ఇది కొండ ప్రాంతంలో విశ్రాంతి తీసుకుంటున్న గొర్రెపిల్ల చిత్రంలా కనిపిస్తుంది. అయితే కళాకారుడు ఈ చిత్రంలో చాలా మానవ ముఖాలను తెలివిగా దాచిపెట్టాడు. ఈ ముఖాలను కనుగొనగలిగే వారిని మేధావులు అంటారు. ప్రస్తుతం ఒక ఆప్టికల్ భ్రమ చిత్రం సోషల్ మీడియాలో చక్కట్లు కొడుతోంది. ఇది మేథస్సుకి పదును పెడుతుంది. దీనిలో ఇంటర్నెట్ వినియోగదారులు గొర్రెపిల్లలా కనిపిస్తున్న ఆప్టికల్ భ్రమ ఫోటోలో దాగి ఉన్న మానవ ముఖాలను కనుగొనమంటూ సవాల్ విసిరారు. ఇటువంటి ఫోటో పజిల్స్ పరిశీలన నైపుణ్యాలను మెరుగుపరచడమే కాదు మీ విమర్శనాత్మక ఆలోచనను కూడా పెంచుతాయని తెలిసిందే. ఈ ఆప్టికల్ ఇల్యూషన్‌ను అర్ష్‌దీప్ సోని అనే యూజర్ ఫేస్‌బుక్‌లో షేర్ చేశారు. ఇది నెటిజన్లను ఆశ్చర్యపరిచింది. మొదటి సారి చూస్తే ఈ ఫోటోలో ఉంది ఇది కొండ ప్రాంతంలో విశ్రాంతి తీసుకుంటున్న గొర్రెపిల్లలా కనిపిస్తుంది. అయితే ఇది సాధారణ చిత్రం కాదు. ఇందులో కళాకారుడు చాలా మానవ ముఖాలను కూడా తెలివిగా దాచిపెట్టాడు. వాటిని గుర్తించే వ్యక్తిని మేధావి అని పిలుస్తారు. అయితే ఈ ముఖాలను వెంటనే గుర్తించడం కష్టం. అందుకే దీనిని ఆప్టికల్ భ్రమకు సరైన ఉదాహరణగా పిలుస్తున్నారు. ఈ డ్రాయింగ్‌లో మీరు ఎన్ని దాచిన ముఖాలను కనుగొనగలరనేది నిజమైన సవాలు. మరి మీరు ఈ సవాలును స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారా? ఇప్పుడు క్రింద ఇవ్వబడిన చిత్రాన్ని జాగ్రత్తగా చూసి.. మీరు ఎన్ని ముఖాలను చూశారో మాకు చెప్పండి? మీరు 5 , 10, 15 ముఖాలా అనేవి గుర్తించండి. వాస్తవంగా ఈ ఫోటోలో ఎన్ని ముఖాలు దాగున్నాయో గుర్తించడం నిజమైన సరదా.. అవును నిజంగా ఆ ఫోటోలో దాగున్న ముఖాలను కనుగొనడం ఒక ఫన్నీ ఫీలింగ్..

## ఈ కూరగాయను తక్కువ అంచనా వేయకండి.. ఎన్నో రోగాలకు మందు ఇది..!



అందరూ ఎక్కువగా ఇష్టపడే కూరగాయల లిస్ట్‌లో వంకాయ ఉండకపోవచ్చు. కానీ దీనిలో ఉన్న పోషకాల విలువ మాత్రం చాలా ఎక్కువ. ఇది ఎన్నో వ్యాధులతో పోరాడే శక్తిని సహజంగా ఇవ్వగలదు. దీని రుచి నచ్చక తినని వాళ్లైనా.. దీని ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ప్రతిరోజూ తినే అలవాటు చేసుకుంటారు. రోజువారీ ఆహారంలో మనం ఎన్నో కూరగాయలు వాడుతాం. కానీ కొన్ని సార్లు వంకాయను తినం.. ఎందుకంటే దాని రుచి నచ్చదని అంటాం. కానీ మనం దీన్ని పూర్తిగా తినకపోవడం ఆరోగ్యానికి ఉపయోగపడే గొప్ప ఔషధాన్ని దూరం చేసుకున్నట్లే అవుతుంది. వంకాయలో ఫైటోన్యూట్రియంట్స్ అనే రసాయనాలు మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి మెదడులోని నర కణాల మధ్య సంబంధాన్ని బలోపేతం చేస్తాయి. దాని వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మతిమరుపు తగ్గుతుంది. ఇందులో ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల రోజూ తింటే ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలం తగ్గకుండా ఉండాలంటే వంకాయ మంచి సహాయం చేస్తుంది. వంకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, మాంగనీస్ శరీరంలోని కణాలను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడి.. క్యాన్సర్ కణాలు పెరగకుండా నియంత్రిస్తాయి. వంకాయలో ఐరన్ ఉండటం వల్ల రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిని పెంచే అవకాశం ఉంటుంది. దీన్ని తరచుగా ఆహారంలో చేర్చడం ద్వారా రక్తహీనత (ఎనిమియా) సమస్యలను తగ్గించవచ్చు. నీరసంగా, అలసటతో ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరం. డయాబెటిస్ ఉన్నవారు కూడా వంకాయ తినవచ్చు. ఇందులో ఉండే పాలిఫినాల్స్ రక్తంలో గ్లూకోజ్ శాతం తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఇది తోడ్పడుతుంది. వంకాయలో ఎక్కువగా ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఆయుర్వేద నిపుణుల మాటల ప్రకారం.. వంకాయ నిద్రలేమి లాంటి సమస్యలకు సహజ చికిత్సగా ఉపయోగపడుతుంది. ఇది శరీరంలోని అధిక వేడిని తగ్గించి, తల నొప్పి, మలబద్ధకం, గొంతులో గరగర, వాంతులు, శరీరంలో వాపులు, వాత రోగాలకు ఉపశమనం ఇస్తుంది. మొదటి దశలో ఉన్న కిడ్నీ రాళ్లను కరిగించే గుణం కూడా దీనిలో ఉంది. ఈ కూరగాయను మీరు ఇష్టపడకపోయినా.. దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం విస్మరించలేనివి. రోజూ వంకాయను తక్కువ మోతాదులో ఆహారంలో చేర్చడం ద్వారా మన ఆరోగ్యాన్ని చాలా మెరుగుపరుచుకోవచ్చు.

# కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కంటిలో కనిపించే సీక్రెట్ లక్షణాలు ఇవే!











మానవ శరీరంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలోని విషాన్ని బయటకు పంపిచడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. అందుకే కిడ్నీల ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తారు ఆరోగ్య నిపుణులు. అయితే ఇప్పుడున్న జీవన శైలీ, తీసుకుంటున్న ఆహారం కారణంగా చాలా మంది కిడ్నీ ఫెయిల్యూర్ వంటి చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కళ్లలో పలు లక్షణాలు కనిపిస్తాయంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

**ఉబ్బిన కళ్లు :** కళ్లు ఉబ్బడం అనేది కొన్నిసార్లు సహజం. అయితే కంటి నిండా నిద్రపోయినా, కళ్లు ఉబ్బినట్లు అనిపిస్తే.. రోజుల తరబడి ఇలానే జరిగితే కాస్త జాగ్రత్తపడాలి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే. కొన్ని సార్లు మూత్రపిండాలు దెబ్బతింటే కూడా కళ్లు ఉబ్బినట్లు కనిపిస్తాయంట. దీనిని ప్రోటీన్యూరియా అంటారంట. అందుకే ఈ విషయంలో కాస్త జాగ్రత్త అవసరం.

**అస్పష్టమైన కంటి చూపు :** మూత్రపిండాలు ప్రమాదంలో ఉంటే కంటి చూపు అస్పష్టంగా కనిపిస్తుందంట. ఎందుకంటే? అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు ఉన్నవారిలో అవి వారి కంటిలోని రక్తనాళాలను కూడా ప్రభావితం చేయడం వలన దృష్టిలో మార్పు వస్తుంది. ఇది మూత్రపిండాలపై కూడా ప్రభావం చూపిస్తుందంట.

**కళ్లు పొడిబారడం :** కళ్లు పొడిబారడం కొన్ని సమయంలో సహజం. కానీ తరచుగా కళ్లు పొడిబారడం, కంటిలో దురద వంటి సమస్యలు తలెత్తే జాగ్రత్తపడాలని చెప్తున్నారు వైద్యనిపుణులు. ఎందుకంటే మూత్రపిండాల సమస్యతో బాధపడే వారిలో కూడా ఈ సమస్య ఉంటుందంట.

**కళ్లు ఎక్కువగా ఎరుపు రంగులోకి మారడం :** కళ్లకు ఏదైనా గాయం అయినప్పుడు లేదా, దుమ్ము ధూళి పడినప్పుడు మాత్రమే కళ్లు ఎరుపు రంగులోకి మారుతాయి. కానీ మీ కళ్లు ఎప్పుడూ ఎరుపు రంగులో ఉంటే మాత్రం తప్పకుండా ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలంట. కళ్లు ఎరుపు రంగులోకి మారడం మూత్రపిండాల వ్యాధికి ప్రధాన కారణం అంటున్నారు నిపుణులు. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట.

# వర్షాకాలంలో వచ్చే వ్యాధులివే.. జాగ్రత్త లేకపోతే కష్టమే!









వర్షకాలం వచ్చిందంటే చాలా వ్యాధులు దండయాత్ర మొదలు పెడుతాయి. వాతావరణంలో మార్పులు, అధిక తేమ వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. మరీ ముఖ్యంగా ఈ సీజన్‌లో అంటువ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. మనం తీసుకునే ఆహారం, నీరు ద్వారా వైరస్ సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్తుంటారు వైద్య నిపుణులు.ముఖ్యంగా ఈ సీజన్‌లో టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ఎక్కువగా వస్తాయి. కాగా ఈ వర్షకాలంలో వచ్చే కొన్ని వ్యాధుల గురించి తెలుసుకుందాం.

టైఫాయిడ్ వర్షకాలంలో టైఫాయిడ్ ఫీవర్ అనేది ఎక్కువగా వస్తుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో కలుషితమైన నీరు, సాల్మోనెల్ల టైఫీ బ్యాక్టీరియా వలన ఈ విష జ్వరం వస్తుంది. కలుషితమైన ఆహారం, కలుషితమైన నీరు ద్వారా ఈ బ్యాక్టీరియా అనేది వేగంగా వ్యాపిస్తుందంట. టైఫాయిడ్ వస్తే విపరీతమైన జ్వరం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.కొన్ని సార్లు ఇది ప్రాణానికి కూడా ముప్పు తీసుకొస్తుంది. అందుకే ఈ సీజన్‌లో ఆరోగ్యం పట్ల అస్సలే అశ్రద్ధ చేయకూడదంట.

కలరా , విరేచనాలు : కలరా వ్యాధి అనేది కలుషితమైన నీరు, అపరిశుభ్రమైన ప్రదేశాల వలన త్వరగా వ్యాప్తిచెందుతుంది. ముఖ్యంగా వర్షకాలంలో చాలా మంది దీని బారినపడుతుంటారు. అందుకే కలరా, విరేచనాల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతుంటారు ఆరోగ్య నిపుణులు.

లెప్టోస్పిరోసిస్ :ఈ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ముఖ్యంగా ఎలుకల మూత్రం ద్వారా కలుషితమైన నీటి ద్వారా వ్యాపిస్తుంది. భారీ వర్షపాతం, నీరు నిలిచిపోవడంతో బ్యాక్టీరియా ఫామై ఈ వ్యాధి వ్యాపిస్తుంటుంది. దీని వలన జ్వరం, విరేచనాలు వంటి సమస్యలు వస్తుంటాయి.

డెంగ్యూ, మలేరియా :వర్షకాలంలో వచ్చే అంటు వ్యాధుల్లో డెంగ్యూ, మలేరియా కూడా ఒకటి. ఇవి నీరు నిలిచి ఉండటం, అపరిశుభ్రమైన వాతావరణం, దోమలు, కలుషిత ఆహారం తినడం వలన వస్తాయి. చాలా వరకు వర్షకాలం ప్రారంభైన కొన్ని రోజుల్లోనే ఈ కేసులు విపరీతంగా పెరిగిపోతుంటాయి. దీని లక్షణాలు చూస్తే మొదట చలి జ్వరంతో చిన్నగా మొదలై, తీవ్రంగా జ్వరం వస్తుంటుంది. తలనొప్పి, బలహీనత, అలసట ఏర్పడుతాయి.

చికున్‌గున్యా :వర్షకాలంలో వచ్చే వ్యాధుల్లో చికున్ గున్యా ఒకటి. ఇది అపరిశుభ్రత వాతావరణం, కలుషిత ఆహారం వలన వస్తుంది. ఈ వ్యాధి వచ్చిన వారిలో కాళ్లు ఉబ్బడం, కాళ్ల నొప్పులు, విపరీతమైన జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతే కాకుండా ఇది దోమ ద్వారా వ్యాపిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి వచ్చిన వారు దీర్ఘకాలికంగా కూడా ఈ సమస్యలు ఎదర్కొనే అవకాశం ఉంటుందంట.

## ప్రపంచంలో రాత్రి లేని దేశం ఒకటి ఉందని మీకు తెలుసా?

# ఆ దేశ అందాలు చూడానికి రెండు కళ్ళు చాలవు సుమా..



పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. ప్రపంచంలో చాలా ప్రదేశాలు రహస్యాలతో నిండి ఉన్నాయి. వాటి గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ప్రపంచంలో వాటి ప్రత్యేకతలకు ప్రసిద్ధి చెందిన అనేక దేశాలు కూడా ఉన్నాయి. వాటిని చూడటానికి , వాటి గురించి తెలుసుకోవడానికి ప్రజలు దూర ప్రాంతాల నుంచి వస్తారు. రాత్రి లేని దేశం ఉందని మీకు తెలుసా. ప్రజలు సౌకర్యవంతమైన జీవితాన్ని గడిపే ఇతర దేశాలలో ఒకటి నార్వే. ఈ దేశంలో రాత్రి ఉండదు. ఇక్కడ సూర్యుడు 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ ప్రదేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలను ఈ రోజు తెలుసుకుందాం. 40 నిమిషాలు మాత్రమే అస్తమించే సూర్యుడు నార్వే యూరోపియన్ ఖండానికి ఉత్తరాన ఉంది. ఇది ఉత్తర ధ్రువానికి చాలా దగ్గరగా ఉంది. ఈ కారణంగా ఇక్కడ చాలా చల్లగా ఉంటుంది. ఈ దేశంలో సూర్యుడు 76 రోజులు అస్తమించడు. దాదాపు రెండున్నర నెలలు, ఇక్కడ రాత్రి 40 నిమిషాలు మాత్రమే ఉంటుంది. ఇక్కడ సూర్యుడు అర్ధరాత్రి 12:40 నుంచి 1:30 గంటల మధ్య దాదాపు 40 నిమిషాలు అస్తమిస్తాడు. అందుకే నార్వేని అర్ధరాత్రి సూర్యుని భూమి అని పిలుస్తారు అని పిలుస్తారు. ప్రజలు పండుగ జరుపుకుంటారు నార్వే ప్రజలు మిడ్‌నైట్ సన్‌ను పండుగగా జరుపుకుంటారు. అర్ధరాత్రి బీచ్‌ను సందర్శించడానికి దూర ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తారు. ఇది మాత్రమే కాదు.. ఇక్కడి ప్రజలు అర్ధరాత్రి సూర్యుడిని చూడటానికి ట్రెక్కింగ్‌కు కూడా వెళతారు. ఈ సమయం ఆ దేశ ప్రజలకు చాలా ప్రత్యేకమైనది. అందమైన దృశ్యాలు నార్వే దేశంలో అందాలకు కొదవ లేదు. ఇక్కడి అందం ఎంతగా ఉంటుందంటే.. అర్ధరాత్రి బోటింగ్, ట్రెక్కింగ్ చేస్తూ ప్రజలు ఇక్కడ తిరుగుతారు. చాలా దూరం నుంచి వచ్చే పర్యాటకులు ప్రతి సంవత్సరం ప్రజలు నార్వేజియన్ నగరమైన ట్రోమ్సోకు ఉత్తర దీపాలను చూడటానికి వస్తారు. దీనిని అరోరా బోరియాలిస్ అని కూడా పిలుస్తారు. ఈ దీపాలను చూడటానికి ఉత్తమ సమయం నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య ఉంటుంది. ఎందుకంటే ఈ సమయంలో రాత్రులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో సూర్యుడు అస్తమించడు. ఇక్కడ దాదాపు 24 గంటలూ సూర్యరశ్మిని ఆస్వాదించవచ్చు.



Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moos-apet, Hyderabad, pin code 500018.